ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -334 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 22 మార్చి 2026

# శ్రీవారి పవిత్రతే ప్రధాన లక్ష్యం

## తిరుమలలో సీఎం చంద్రబాబు

**సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కోసం టెక్నాలజీ వినియోగించాలని ఆదేశం**

**లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు స్పష్టం**

**టీటీడీ ద్వారా రూ.750 కోట్లతో 5 వేల నూతన ఆలయాల నిర్మాణ ప్రణాళిక**

**పేదలకు వైద్య సేవలు అందించే ప్రాణదానం కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచన**





**తిరుమల,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా **మిగతా 2లో...**

# ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి

## టెహరాన్, బీరుట్ నగరాలపై ఉధృత దాడులు



**టెహరాన్, టెల్ అవీవ్, మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రంపై శనివారం దాడి జరిగింది. అధికార ఇరాన్ వార్త సంస్థ కూడా ఈ దాడిని ధృవీకరించింది. అయితే అణు ధార్మికత ముప్పు లేదని వెల్లడించింది. ఈ దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. శనివారం తెల్లవారుజామున టెహరాన్‌పై భారీగా వైమానిక దాడులు కొనసాగాయని స్థానిక ప్రజలు తెలిపారు. తక్షణ కాల్పుల విరమణ మాత్రమే కాకుండా, యుద్ధాన్ని శాశ్వతంగా, సంపూర్ణంగా, సమగ్రంగా ముగించడానికి చర్యలు తీసుకోవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి పేర్కొన్నారు. టెహరాన్, బీరుట్ నగరాలపై శనివారం ఇజ్రాయిల్ భీకరంగా దాడులు కొనసాగించింది. గత మూడు వారాలుగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు **మిగతా 2లో...**

# ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం...

**హోటళ్లకు ఇవ్వండి: రాష్ట్రాలకు కేంద్రం లేఖ**

**వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం**

**హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రం**

**రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ**



2లో.



# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

**హైదరాబాద్,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోన్రూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **మిగతా 2లో...**

# పీఎస్‌యూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కి పెంపు..

**సానుకూలంగా ప్రభుత్వం!**

**ప్రతిపాదనకు కేబినెట్ సబ్ కమిటీ సూత్రప్రాయ అంగీకారం**

**రాష్ట్రవ్యాప్తంగా 8,500 మందికి లబ్ధి చేకూరే అవకాశం**

**త్వరలో ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్**




2లో.

# నక్కపల్లి వద్ద మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ

**23న శంకుస్థాపన చేయనున్న సిఎం చంద్రబాబు**

**కేంద్రమంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు రాక**

**రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు నిర్మాణం**




# ఏపీలో త్వరలోనే నంది అవార్డుల పునఃప్రారంభం

**కీలక వివరాలు వెల్లడించిన మంత్రి కందుల దుర్గేశ్**

**కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**విశాఖను సినిమా హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటన**

**చిరంజీవి వ్యాఖ్యల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న నిర్ణయం**



# యుద్ధం ముగిస్తాం

**యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం**

**ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం**

**సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం**

**ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్**

**ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత**



**వాషింగ్టన్,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్యా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. **మిగతా 2లో...**

# 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు: కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, వాటికి చట్టబద్ధమైన హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఈ అంశానికి సంబంధించి ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు**మిగతా 2లో...**

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**మొదటిపేజీ తరువాయి**



అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం...

## హోటళ్లకు ఇవ్వండి: రాష్ట్రాలకు కేంద్రం లేఖ

**మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

వాణిజ్య సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య సిలిండర్లను అదనంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించడానికి చర్యలు చేపట్టిన కేంద్రం, ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ చర్యతో ఓవరాల్ కేటాయింపులు 50 శాతానికి చేరుకున్నట్టయింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ రాశారు.వాణిజ్య సిలిండర్లకు సంబంధించి హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీ ఆహార కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. ఆహార కేంద్రాలకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టర్ అయిన వాణిజ్య సంస్థలతో పాటు పీఎన్‌జీ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ అదనపు కేటాయింపులు వర్తిస్తాయని తెలిపింది.

వలస కూలీలకు 5 కిలోల సిలిండర్లు అందజేయాలని, వాటిని సరఫరా చేస్తామని సూచించింది. ఎల్లుండి నుంచి సిలిండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్రం తెలిపింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని ఆదేశించింది.

# పీఎస్‌యూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కి పెంపు..

## సానుకూలంగా ప్రభుత్వం!

**అమరావతిమార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీలోని ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూ), గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. వీరి పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ అంశంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పురపాలక శాఖ మంత్రి నారాయణలతో కూడిన కమిటీ ఇప్పటికే సమావేశమైంది. పదవీ విరమణ వయసు పెంపునకు ఈ కమిటీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. ఈ నిర్ణయం అమలైతే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,500 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, 9, 10 షెడ్యూల్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై దృష్టి సారించి, మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వయసు పెంపు వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం వంటి అంశాలను కూడా కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# ఏపీలో త్వరలోనే నంది అవార్డుల పునఃప్రారంభం

**అమరావతిమార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.విశాఖపట్నంలో సినిమా నిర్మాణానికి అనువైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ప్రోత్సహించి నిర్మాణ సంస్థలను ఇక్కడికి ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ వివరించారు. కూటమి ప్రభుత్వం కళాకారుల అభివృద్ధికి, సినిమా రంగం బలోపేతానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంది అవార్డుల ప్రదానోత్సవానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... కళాకారులను ప్రోత్సహించడంలో పొరుగు రాష్ట్రమైన ఏపీ కొంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా మంత్రి కందుల దుర్గేశ్ నంది అవార్డులపై ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నంది నాటకోత్సవాలను కూడా తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలుగు సినీ, నాటక రంగాల్లోని కళాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అవార్డుల ఎంపిక ప్రక్రియ, జ్యూరీ కూర్పు, దరఖాస్తుల ఆహ్వానం వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడతాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి**

వచ్చే శుక్రవారం అసెంబ్లీలో తాము 'ప్రైవేట్ మెంబర్ బిల్లు' ప్రవేశపెట్టబోతున్నామని, దీనికి అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన రోజే 6 గ్యారెంటీల ఫైలుపై సంతకం చేశారని, గవర్నర్ ప్రసంగంలో కూడా ఇదే చెప్పించారని... కానీ ఇప్పుడు ఆ ఫైలు ఎక్కడుందో తెలియడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఈ బిల్లు చట్టంగా మారితే... మహిళలకు రావాల్సిన రూ.2,500, రైతులకు రూ.15,000 రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా వంటివి ప్రజల హక్కుగా మారుతాయని, ప్రభుత్వం ఎగ్గొట్టే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కూడా బీజేపీ ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లును ఆమోదించి చట్టం చేసిన దాఖలాలు ఉన్నాయని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఆరు గ్యారెంటీల్లో కనీసం 'అర' గ్యారెంటీ కూడా సరిగ్గా అమలు కాలేదని, 4 కోట్ల మంది ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని ఎద్దేవా చేశారు.

# శ్రీవారి పవిత్రతే ప్రధాన లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.



## తిరుమలలో ఆహార పరీక్షా కేంద్రం

### ఫుడ్ ల్యాబ్‌ను ప్రారంభించిన చంద్రబాబు

తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు. ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.

# ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి

**మొదటిపేజీ తరువాయి**

2వేలమందికి పైగా మరణించారు. కేవలం లెబనాన్‌లోనే వెయ్యిమందికి పైగా మృతి చెందారు. పది లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారు. బీరుట్‌లోని హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా తాము దాడులు జరుపుతున్నామని ఇజ్రాయిల్ ప్రకటించింది. వచ్చే వారం ఈ దాడులు మరింత గణనీయంగా, ఉధృతంగా మారతాయని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. మరోవైపు పశ్చిమాసియాకు వేలాదిమంది నావికా బలగాలను అమెరికా పంపుతోంది.

**ఇరాన్ చమురుపై ఆంక్షలు ఎత్తివేస్తున్నాం**

యుద్ధం వల్ల స్తంభించిన ఇరాన్ చమురు అమ్మకాలను అనుమతించేందుకు వీలుగా 30రోజుల పాటు ఆంక్షలు రద్దు చేస్తున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. హార్మూజ్ జలసంధిలో నిలిచిపోయిన చమురు ట్యాంకర్లలోని చమురును విక్రయించుకోవడానికి వీలుగా ఇరాన్‌పై గల నిషేధాన్ని ఎత్తివేస్తున్నామని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. రెండు వారాల్లో ఇలా తాత్కాలికంగా అమెరికా ఆంక్షలు ఎత్తివేయడం ఇది మూడవసారి. గతంలో రష్యా చమురుపై కూడా ఆంక్షలను సడలించింది.

కాగా ఈ ప్రకటనపై ఇరాన్ వెంటనే స్పందించింది. అమెరికా ప్రకటనని ఖండించింది. ప్రస్తుతం సముద్ర రవాణాలో తమ చమురు నిల్వలేవీ స్తంభించలేదని పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌కు సంబంధించి అందుబాటులో వున్న మిగులు చమురు నిల్వలేవీ ఇరాన్ వద్ద లేవని మహారాష్ట్రలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఎక్స్ పోస్టులో తెలిపింది.

**ముందు యుద్ధం ఆగాలి**

హార్మూజ్ జలసంధి ద్వారా నౌకల రవాణా నిలిచిపోవడంతో ముడి చమురు సరఫరా ఆగిపోయి పలు దేశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. చమురు ధరలు 50శాతం మేరా పెరిగాయి. ఈ నేపథ్యంలో హార్మూజ్ ద్వారా నౌకల రాకపోకలు సురక్షితంగా జరిగేలాచూడాలని, తమ దేశ నౌకలను అనుమతించాలని 22 దేశాలు ఇరాన్‌ను అభ్యర్థించాయి. అలాగే ఇరాన్ చమురు క్షేత్రాలను, నౌకలను టార్గెట్ చేయడాన్ని ఖండించాయి. యుద్ధ చర్యలు ప్రపంచ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని యుఎఇ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. దీనిపై 22 దేశాల నేతలు సంతకాలు చేశారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభించడానికి ముందు తమని మాట మాత్రంగానైనా సంప్రదించలేదని ఈ దేశాలు ఇప్పటికే పేర్కొన్నాయి. తాజాగా పరిస్థితులు ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ఈ దేశాలు ముందుకొచ్చాయి. అయితే వీటన్నింటికంటే ముందుగా యుద్ధం తక్షణమే నిలిచిపోవాలని జర్మనీ, ఫ్రాన్స్ స్పష్టం చేస్తున్నాయి. ముందుగా అది జరిగితేనే తర్వాత ఏ చర్యలైనా చేపట్టడానికి వీలు వుంటుందని పేర్కొంటున్నాయి. ఈ వారాంతంలో ట్రంప్‌తో మాట్లాడనున్నట్లు జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ చెప్పారు. కాగా హార్మూజ్ గుండా జపాన్‌కు సంబంధించిన నౌకలు వెళ్ళడానికి ఇరాన్ అనుమతించడానికి సిద్ధంగా వుందని క్యోడో వార్తా సంస్థ శనివారం తెలిపింది.

**ఇరాన్‌లో లక్ష్యాలు దాదాపుగా సాధించాం : ట్రంప్**

ఇరాన్‌పై సాగించిన యుద్ధంలో తమ లక్ష్యాలను దాదాపుగా సాధించామని ట్రంప్ చెప్పుకున్నారు. ఇరాన్ సైనిక పాటవాన్ని నిర్మూలించడం, అణ్వాయుధాన్ని అభివృద్ధిపరచకుండా అడ్డుకోవడం తమ కీలక లక్ష్యాలని వాటిని నెరవేర్చామని చెప్పారు. అందువల్ల ఇరాన్‌లో యుద్ధాన్ని ముగించే విషయమై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ విషయంలో ట్రంప్ పలురకాలుగా ప్రకటనలు చేస్తున్నారు. ఒకపక్క పశ్చిమాసియాకు 2500మంది అదనపు నావికులను పంపిస్తున్నారు.మరోవైపు యుద్ధం కోసం అదనంగా నిధులు కావాలని కాంగ్రెస్‌ను కోరుతున్నారు. వీటన్నింటికీ మించి ఇరాన్‌పై ఇక యుద్ధాన్ని ముగిస్తామంటున్నారు. పైగా హార్మూజ్ జలసంధిని పరక్షించుకోవాల్సిన బాధ్యత నాటో దేశాలదేనని, అమెరికాకు దానితో సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

హిందూ మహా సముద్రంలోని అమెరికా, బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డిగో గార్సియాను ఇరాన్ లక్ష్యంగా చేసుకోవడాన్ని బ్రిటన్ ఖండించింది.

# నక్కపల్లి వద్ద మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ

**విశాఖపట్టణం,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఉక్కు కర్మాగారం కోసం సోమవారం సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామిలు శంకుస్థాపన చేయనున్నారు.ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈనెల 23వ తేదీన భూమిపూజ చేయనున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి, పాయకరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఉక్కు కర్మాగారం వస్తే దానిపై ఆధారపడే వందలాది చిన్న తరహా పరిశ్రమలు చుట్టుపక్కల ఏర్పడతాయి. తద్వారా పరోక్ష ఉపాధి భారీగా పెరుగుతుంది. ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి. గత 21 నెలలుగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన పారిశ్రామిక విధానాలు, సులభతర వాణిజ్యం, వేగవంతమైన అనుమతుల వల్లే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. విశాఖపట్నం పోర్టుకు సమీపంలో ఉండటంతో ముడిసరుకు రవాణా , ఎగుమతులకు ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ప్రాజెక్టు ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌ను 'భారతదేశ ఉక్కు రాజధాని'గా మార్చే దిశగా వేసిన బలమైన అడుగని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

ఇలా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది. ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది. గత 21 నెలల కూటమి ప్రభుత్వ కృషితో ఈ భారీ ప్రాజెక్టు సాకారం కాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఈ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేయనుంది.

# యుద్ధం ముగిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్



**న్యూఢిల్లీ,మార్చి21(ఆర్‌ఎన్‌ఎ):**

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలకు మహర్దశ..!

**దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష..**

**శ్రీశ్రీశ్రీ సీతా సమేత రామాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా - గడికోట శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -** జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రామాపురం మండల కేంద్రమైన బండపల్లె గ్రామ పంచాయతీలోని బయనేని హరిజనవాడలో గత వైసీపీ ప్రభుత్వ సహకారంతో గడికోట శ్రీకాంత్ రెడ్డి చొరవతో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయంలో శనివారం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వివిధ పూజ, హోమాది కార్యక్రమాల నడుమ విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంబోత్సవ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామస్తులు, మండల వైసీపీ శ్రేణులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. గ్రామస్తులు ఆహ్వానం మేరకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డిని పూల వర్షం కురిపిస్తూ డప్పులు వాయిస్తూ బాణాసంచా పేలుస్తూ గజమాలతో, పూలమాలలతో స్వాగతం పలికారు. గ్రామస్తులకు అభివాదం చేస్తూ గ్రామ పెద్దలను ఆత్మీయంగా పలకరిస్తూ ఆలయం వద్దకు చేరుకున్నారు. వేద పండితులు వేదమంత్రాలతో పూర్ణ కుంభాలతో ప్రదక్షిణానంతరం ఆలయంలోనికి స్వాగతించారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల వారిని దర్శించుకున్నారు. హోమాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆపై వేద పండితులచేతుల మీదుగా వేదాశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. ఆలయ నిర్మాణానికి ఎంతో సహకరించిన శ్రీకాంత్ రెడ్డిని వైసీపీ శ్రేణులు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ వైయస్ మోహన్ రెడ్డి సహకారంతో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని నియోజక వర్గంలోని పలు పెద్ద ఆలయాలకు పెద్ద ఎత్తున సి జి ఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

**శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన బయనేని హరిజనవాడ వాసులు..**

బండపల్లె గ్రామంలోని బయనేని హరిజనవాడలో రామాలయ నిర్మాణానికి వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో రూ 10 లక్షల నిధులను మంజూరు చేయించడంతో పాటు ఆలయ నిర్మాణంలో మీవంతు కృషి, తోడ్పాటు, చొరవ అభినందనీయమంటూ శ్రీకాంత్ రెడ్డిని గ్రామస్తులు ప్రత్యేక అభినందనలతో ముంచెత్తారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులంతా ఏకమై శ్రీకాంత్ రెడ్డి కి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు..

# ఈ రంజాన్ పండుగ తత్వం శాంతి, ఐక్యత, మానవత్వం మరియు సోదరభావానికి ప్రతీక..

**- ప్రపంచ వ్యాప్తంగా శాంతి చేకురాలని ప్రార్థనలు చేయండి.. నిస్సార్ అహ్మద్**

**- నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు..**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -** మదనపల్లి :– ముస్లిం, మైనార్టీల పవిత్ర రంజాన్ మాసం కటోర నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలతో మొదలెట్టి రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆనందంగా ఉందని ఈ రంజాన్ పండుగ తత్వం శాంతి, ఐక్యత, మానవత్వం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని మదనపల్లె వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని మదనపల్లె పట్టణ పరిధిలోని నక్కలదిన్నె ఈద్గా మైదానంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. పేద బీద హోదా తేడా లేకుండా అందరితో మమేకమై ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని పలు మసీదులలో ప్రార్థనలలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వగృహంలో పలువురు వైయస్ఆర్ సీపీ



నాయకులు, కార్యకర్తలు నిస్సార్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మాసంలో ఉపవాసాలు, దానధర్మాలు, ఆత్మపరిశీలన ద్వారా సమాజంలో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడం, మత సామరస్యాన్ని పెంపొందించడం మరియు కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశమని నిస్సార్ అహ్మద్ అన్నారు. రంజాన్ ప్రార్థనల సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా శాంతి చేకురాలని ప్రార్థనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పవిత్ర సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలు, యుద్ధాలు తగ్గి, శాంతి నెలకొనాలని, ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శాంతి, సౌహార్ద్రం, రంజాన్ కేవలం ఆకలిని నియంత్రించడం కాదు, ఓర్పు, సహనం మరియు ఇతరుల పట్ల ప్రేమను నేర్పిస్తుందని, ఇది సమాజంలో శాంతికి పునాది వేస్తుందని, దీనిని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అలవరుచుకోవడమే రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశమన్నారు. పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు..

# అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

**- అభయాంజనేయ స్వామి వారి తిరుణాల కు ముఖ్యఅతిథిగా - గడికోట శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -** అభయాంజనేయ స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్టు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి రూరల్ మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామ పంచాయితీ సుండుపల్లె రహదారి మార్గంలోని కుమ్మరపల్లె గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు అలాగే గ్రామస్తుల భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో అంగరంగ వైభవంగా జరిగిన స్వామివారి తిరుణాలకు గ్రామస్తులు, స్థానిక వైసీపీ శ్రేణులు ఆహ్వానం మేరకు శ్రీకాంత్ రెడ్డి శనివారం కుమ్మర పల్లెకు చేరుకున్నారు. గ్రామంలోకి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డిని గ్రామస్తులు వైసీపీ శ్రేణులు డప్పు వాయిద్యాలతో, పూల వర్షం కురిపిస్తూ గజమాలతో, పూల మాలల తో బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులకు అభివాదం చేస్తూ గ్రామ పెద్దలను ఆప్యాయంగా పలకరిస్తూ అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్దకు నడక మార్గంలో చేరుకున్నారు. గ్రామస్తులతో కలిసి అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ గౌరవ మర్యాదలతో పూజారులు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు వైసీపీ, శ్రేణులు ఏకమై దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆయన దీవెనలతో సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వ పెద్దలు పోటాపోటీగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా అభయాంజనేయ స్వామి వారు సబుద్ధి ప్రసాదించాలని ఏవేవయితే హామీలు ఇచ్చారో అన్ని హామీలను నెరవేర్చే విధంగా శక్తిని ఇవ్వాలని వేడుకున్నారు..

# శుభాల వసంతం రంజాన్..

**- ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు..- మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని నా ఆకాంక్ష..**

**- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట.. - ముస్లిం సోదరులతో మమేకమై ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న - గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -** స్థానిక నియోజకవర్గ పరిధిలోని శుభాల వసంతం రంజాన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం రాయచోటి లోని ఈద్గా ప్రాంగణంలో జరిగిన నమాజ్ ప్రార్థనల్లో ముస్లిం మైనార్టీ సోదరులతో మమేకమై గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి నేడు భక్తి శ్రద్ధలతో, సంతోషాలతో పండుగ జరుపుకోవాలని హర్షణీయమన్నారు. నమాజ్ ప్రార్థనల్లో వేలాది మంది పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈద్గాలో ప్రార్థనల సౌకర్యార్థంఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని, మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి



నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

**ఈద్ ముబారక్ బయ్యా..**

నమాజ్ ప్రార్థనలనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దల నుంచి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.

**ఈద్గా అభివృద్ధిలో శ్రీకాంత్ రెడ్డి చొరవ అభినందనీయం..**

ఈద్గా అభివృద్ధిలో మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయమంటూ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈద్గా ప్రహరీ గోడ, వజూఖానా నిర్మాణాలు, పెయింటింగ్స్ తదితర అభివృద్ధి పనులలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ల కృషి మరువలేనిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ వైస్ చైర్మన్ రియాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, సీనియర్ నాయకులు జమాల్ ఖాన్, అలీ నవాజ్ ఖాన్, జాకీర్, షబ్బీర్, కొలిమి చాంద్ బాష, ఫయాజ్ అహమ్మద్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, జిన్నా షరీఫ్, సాధక్ అలీ, జాఫర్ అలీ ఖాన్, అన్నా సలీం, కొత్తపల్లె ఇంతియాజ్, ఖలీల్, రైతుమిత్ర ఖాదర్ బాష, నాసర్, హుసేన్, హజరత్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు

# గేట్ 2026 ఫలితాలలో అఖిల భారత ర్యాంకు 166 సాధించిన దేరెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి



**పాణ్యం ప్రతినిధి, మార్చి21,(ప్రజారిపబ్లిక్ న్యూస్)** స్థానిక మండలం,లోని బలపనూరు గ్రామానికి చెందిన దేరెడ్డి మురళీధర్ రెడ్డి రెండవ కుమారుడు దేరెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి గేట్ 2026 పరీక్ష ఫలితాలలో అఖిలభారత ర్యాంకు 166 గేట్ స్కోరు 857 సాధించారు. వంద మార్కుల గాను 73.35% మార్కులతో కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిఎస్ నందు ఘన విజయం సాధించారు. ఈఅద్భుతమైన ర్యాంకుతో టాప్ ఐఐటి లు బాంబే, కాన్పూర్, ఖరగ్పూర్, మరియు ఐఐఎస్సీలో M.Tech/ MS ,ఎంటెక్ మరియు ఎమ్మెస్ ల లో సీటు పొందే అవకాశాలు ఉన్నాయి అగ్రసేనిలో కూడా ఉద్యోగం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి దాదాపు అన్ని పాత ఐఐటీలలో స్పెషలైజేషన్ను బట్టి అడ్మిషన్ పొందే అవకాశం ఉన్నది. ఈ సందర్భంగా పలువురు దేరెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి మంచి ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు ఆయనను అభినందించారు.

# ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాటసాని దంపతులు



**కల్లూరు ప్రతినిధి, మార్చి 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** రంజాన్ పండుగ పురస్కరించుకొని కల్లూరు అర్బన్ 33 వ వార్డు నందు : వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు ఎస్.ఎం భాష ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ,కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అన్ని వర్గాల ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.రంజాన్ పండుగ ఆత్మీయత, సహనం, సేవా భావాలకు ప్రతికగా నిలుస్తుందని పేర్కొంటూ, ముస్లిం సోదరుల ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామ భూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 33 వ వార్డు మాజీ కార్పొరేటర్ నరసింహులు,32వ వార్డు సాన శ్రీనివాసులు 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, రంగప్ప , వీరేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు , లోక రాజు, శంకరయ్య, భాస్కర్ , తిరుమలేష్ గౌడ్ వార్డులోని నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మా కార్యకర్తలనుఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరికి అద్భుతమైన రిటన్ గిఫ్ట్స్ ఉంటాయి




**బేతంచర్ల ప్రతినిధి, మార్చి 21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మా పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరికి అద్భుతమైన రిటర్న్ గిఫ్ట్స్ ఉంటాయి, అధికారం తమ చేతుల్లో వుంది కదా అని అధికార పార్టీ నాయకులు మితిమీరి,ఆగడాలకు దౌర్జన్యాలకు,కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడితే మాత్రం ముమ్మందు వారు భారీ మూల్యం చెల్లించక తప్పదు! క్యాప్షన్ : ముందు వుంది ముసల్ల పండుగ,ఇల్లు అలక గానే పండుగ కాదు,నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది,ఖచ్చితంగా నూటికి నూరుపాళ్ళు రాబోయే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో తిరుగులేని ప్రజాదరణతో వైస్సార్సీపీ పార్టీ జెండా డోన్ గడ్డపై సగర్వంగా ఎగరడం,రెపరెప లాడటం తథ్యం! మన ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అన్నయ్య రాబోయే 2029 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో తిరిగి తన సత్తా చాటి పూర్వపు వైభవం సాధించడం ఇక నల్లేరు మీద నడకే అని తెలిపారు

# పేదలకు సాయం చేయాలి




**చిప్పగిరి, మార్చి, 21, (రిపబ్లిక్ న్యూస్ )** పేదలకు సహాయం చేయాలని సయ్యద్ అర్షద్ హాదీ ఖాద్రి సాహెబ్ కోరారు, మండల కేంద్రమైన చిప్పగిరి లో ని భం భం సాహెబ్ దర్గా వద్ద రంజాన్ నవాజులు ఆయన చదివించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా ప్రసాదించిన దానిలో కొంత భాగాన్ని పేదల కోసం ఖర్చు పెట్టాలన్నారు,అల్లా రంజాన్ నెలలో ఖురాన్ ను అవతరింపజేసి, ముస్లింల కోసం రోజాను ప్రసాదించాలని ఆయన తెలిపారు. రోజా అనేది పేదల యొక్క ఆకాలి, దప్పికలను తీసుకోవడానికి అల్లా ప్రసాదించిన గొప్ప వరం అన్నారు,దీని అర్థం ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయాలని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు, రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని ఏరూరు, నేమకల్, నగరడోన, రామదుర్గం ఈద్గాల్లో రంజాన్ నమాజ్ చదివారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ అరిఫుద్దీన్ ఖాదిరి, అబ్దుల్ మునఫ్, ముల్లా పెద్ద సత్తార్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసానిస్తుంది... : ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి, మార్చి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం భరోసాగా నిలుస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కౌతాళం మండలం కౌతాళం గ్రామానికి చెందిన పరిమళ బాయి కి రూ. 1,48,847, కర్నూలు మండలం రేమాట గ్రామానికి చెందిన బల రాముడు కి రూ. 75,122 సీ.ఏం సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయాన్ని ఆయన పంచలింగాల



గ్రామంలోని తన స్వగృహంలో లబ్దిదారులకు అందజేశారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని తెలిపారు



# భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 21 రిపబ్లిక్ న్యూస్** మండల వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు పట్టణంలోని మేధార దొడ్డి సంత గేటు నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా చెరుకుట్లపల్లి రోడ్డు వైపు ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు అక్కడ మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఒకరినొకరు ఆ లింగం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అదేవిధంగా దాదేపల్లి ,ఖాన్ సాబ్ మిట్ట,గుట్టపల్లి ,ఏ కొత్తకోట ,కోటూరు, అంకుతోటపల్లి, మర్రిమాకులపల్లి, కాకతి తదితర గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు ఈద్గా మసీదులలో ప్రార్థనలు చేశారు.

# మానవీయతే మహోన్నతం

## మృతుని కుటుంబానికి అండగా.. మాజీ ఎంపీపీ



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 21, శింగనమల**

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఖాజవలి కుమారుడు నూర్ బాషా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందాడు. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటన తెలుసుకున్న మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి వెంటనే మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని మానవీయ దృక్పథంతో రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూర్ బాషా మరణం చాలా బాధాకరమని, కుటుంబానికి ఇది తీరని లోటని అన్నారు. ఇలాంటి కష్ట సమయంలో అందరం కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ గ్రామ ప్రజలు కూడా శ్రీనివాస్ రెడ్డి చేసిన సహాయాన్ని అభినందించారు. కష్టకాలంలో సహాయం చేయడం నిజమైన మానవత్వమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంత ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారప రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నారాయణ రెడ్డి, బాబయ్య, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు. తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబానికి ఇలాంటి సమయంలో వారికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం ద్వారా మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మరోసారి నిరూపించారు.

# మాజీ కౌన్సిలర్ వరదరాజులు ను సన్మానించిన వైయస్సార్ సిపి నాయకులు



**గుత్తి మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి ఆర్,యస్ స్థానిక అంబేద్కర్ భవన్ నందు ఇటీవల కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న 07 వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వరదరాజులను ఘనంగా సన్మానించిన వార్డు ఇన్చార్జ్ కే యం రంగనాయకులు వార్డు అధ్యక్షులు పోగుల అరుణ్ కుమార్ వార్డు ముఖ్య నాయకులు అశోక్ లింగారెడ్డి భాస్కర్ బాబు పల్లె బ్రహ్మ రెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ మల్లికార్జున మైనార్టీ ముఖ్య నాయకులు జిమ్ భాష

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వరదరాజులు మాట్లాడుతూ ఈ పదవి కాలం పూర్తి చేసుకోవడం ఆరంభం మాత్రమే అని భవిష్యత్తులో ఇలానే ఐక్యంగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసి నెక్స్ట్ జనరల్ ఎలక్షన్లలో మన వైవిఆర్ ను అఖండ మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డి సీఎం చేసుకోవడమే మన తదుపరి లక్ష్యం అని భవిష్యత్తులో అందరూ ఇలానే యూనిట్ గా ఉండి సమస్యలపై పోరాడుదాం అని అలానే పార్టీ అనుబంధ సంఘాలలో సభ్యులు ముక్కుముడిగా కలిసిమెలిసి చిన్న పెద్దా పొరపాట్లు ఏమైనా ఉన్న అందరూ కలిసిమెలిసి పార్టీ అభ్యున్నతి కోసం కలిసి పని చేయాలని పేర్కొనడం జరిగింది తనకు ఇంతటి అవకాశం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి సిబి మంజునాథ రెడ్డి, కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి,మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, బళ్లారి రాజ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, వార్డు వైసీపీ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలానే పార్టీ జెండా ఎగిరి వేయడానికి తను నా వంతుగా కృషి చేస్తానని మద్దతు తెలుపుతానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న 08వ వార్డు ఇంచార్జి బళ్లారి హరినాథ్ రెడ్డి 25 వ వార్డు వైసిపి నాయకులు మురళి ఆచారి హరిబాబు

బోయ పవన్ కుమార్ యూత్ విభాగం అధ్యక్షులు భాస్కర్ బాబు, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు చిన్న బాబు, ఎస్సీ విభాగం సెక్రటరీ పాండు రంగ, బెలదారి రవి, యూత్ విభాగం జనరల్ సెక్రటరీ రంగస్వామి, సూర్యనారాయణ, హరినారాయణ, స్టూడెంట్ విభాగం సెక్రటరీ వెంకటేష్ (అలియాస్ యేసు), సురేష్ బాబు, పవన్ కుమార్, అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు..

# అరటి రైతులు వెలవెల

**హార్టికల్చర్ హబ్ ప్రభుత్వ దేయం**

**అరటి రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా**

**మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోండి**

**సిండికేట్ దళారులపై చర్యలు చేపట్టండి**

**అనంతపురం రైతు సంఘం డిమాండ్**




**అనంతపురంమార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రకృతి వైపరీత్యాలకు జిల్లా అరటి రైతాంగం వేల ఎకరాలలో నష్టపోయారని దీంతో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో వెలవెల పోయినట్లు రైతులు ఆవేదన చెందారు. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తామని కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ రోజుకో ప్రకటన చేసిందని రైతు సంఘం నాయకులు మండిపడ్డారు. శనివారం ఉదయం 11 గంటలకు అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతు సంఘం నాయకులు అరటి రైతులతో వినూత్న నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు.

**అప్పుల ఊబిలో కూరుకుపోయిన అరటి రైతులు**

ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పశ్చిమాసియా దేశాల యుద్ధం ప్రభావం వల్ల జిల్లా అరటి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా యుద్ధం సాకుతో దళారులు, వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అరటి రైతులను ఆర్థికంగా ముంచుతున్నారన్నారు. గత నెలలో టన్ను రూ.20 వేల రూపాయలు ఉండేదని, అయితే ఇప్పుడు కనీస ధర ఐదు నుంచి ఆరు వేల రూపాయల వరకు పలకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. లక్షల రూపాయలను పెట్టుబడిగా వెచ్చించినప్పటికీ కూడా కనీస మద్దతు ధర గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అమ్ముకోలేక, మార్కెట్ లేకపోవడంతో పండించిన అరటి పంటను రైతులు రోడ్లపైనే పడేసే దుస్థితి ఏర్పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులు తీరక పంట దిగుబడి కోసం మళ్లీ అప్పులు చేసి పెట్టుబడి పెడితే ఆ పెట్టుబడి కూడా రాక వేల హెక్టార్లలో సాగుచేసిన అరటి రైతులు జిల్లాలో ఆర్థికంగా నష్టపోయి అప్పులు ఊబిలో చిక్కుకున్నారన్నారు. అకాల వర్షాల కారణంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికీ ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కూడా ప్రభుత్వానికి పట్టనట్టుగా అసెంబ్లీలో ధరల స్థిరీకరణకు బడ్జెట్ ను కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. హార్టికల్చర్ పండిస్తున్నటువంటి రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి అరటి రైతులు గోడు పట్టదా అంటూ ఎద్దేవా చేశారు. అరటికి టన్నుకు మద్దతు ధర రూ 25 వేల రూపాయల చొప్పున ప్రకటించి ప్రభుత్వం గానీ, వ్యాపారస్తులతో గానీ కొనేటట్లు చూడాలనికోరారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో అరటి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఇంటి పట్టాల పేరిట మోసాలు

## ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

**అక్రమంగా గుడిసెలు వేస్తే తొలగింపులు తప్పవు**

**ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**నా పేరు, పార్టీ పేరు వాడినా చర్యలు తప్పవని హెచ్చరిక**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి**

**ఇళ్ల పట్టాలు ఇస్తామని స్పష్టీకరణ**



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 21, రాప్తాడు**

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఇంటి పట్టాల పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా ఉప్పరపల్లి, కురుగుంట, సోములదొడ్డి, కక్కలపల్లి ప్రాంతాల్లో వంకల భూముల్లో గుడిసెలు వేయడం, కొన్ని వివాదస్పద స్థలాల్లో ఇంటి పట్టాలు ఇస్తామంటూ డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న వార్తల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. వంకలు, ఇతర ప్రభుత్వ, వివాదాస్పద భూముల్లో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో వంకలు ఇతర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసుకున్న వారి పరిస్థితి ఏంటన్నది భారీ వర్షాలు వచ్చిన సమయంలో చూశామన్నారు. ఇప్పటికే నిర్మించుకున్న వాటిని కూడా తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అలాగే వంకల భూములు ఎక్కడ ఏంటి అన్నది రెవెన్యూ అధికారులు స్పష్టంగా హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. వీటిని ప్రజలు జాగ్రత్తగా గమనించాలన్నారు. గతంలో కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం, డబ్బు కోసం చేసిన నిర్వాకం వలనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇప్పుడు కూడా కొందరు వ్యక్తులు అలాంటివి చేస్తున్నారన్నారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుంటూ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు పార్టీల పేర్లు, కుల సంఘాల పేర్లతో చాలమణి అవుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇలాంటివి ఎవరికి ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు అందజేస్తామని.. ఎవరూ ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రాజనాలబండపై సత్యప్రమాణాలు జోరు



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 21 రిపబ్లిక్ న్యూస్**

సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్య ప్రమాణాల జోరు కొనసాగింది రాష్ట్రం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి బండపై గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి లక్ష్మీ నరసింహ స్వాములను దర్శించుకున్నారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు చిత్తూరుకు చెందిన దంపతులు ఇంట్లో 13 గ్రాముల బంగారం చోరీ రావడంతో స్వామివారి వద్దకు వెళ్లి రావాల్సి ఉండగా శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు తమ కాంపౌండ్ లో బంగారాన్ని వేసినట్లు తెలిపి అమ్మ స్వామి వారి చెంత పెట్టి పూజలు చేశారు అనంతరం సొత్తును వారికి అప్పగించారు. ఆలయ అభివృద్ధికి సమాధి అడ్డంగా ఉందని టిటిడి అధికారులు తెలపడంతో పాపులమ్మ వారసులు సమాధిని తొలగించేందుకు ముందుకు వచ్చారు. సమాధి తీసిన తర్వాత టిటిడి అధికారులు అభివృద్ధి వేగవంతం చేయాలని వారు కోరారు.

# భక్తిశ్రద్ధలతో బనగానపల్లెలో

# రంజాన్ పండుగ వేడుకలు



**బనగానపల్లి రిపబ్లిక్,(న్యూస్) మార్చి 21** రంజాన్ పండుగ వేడుకలు బనగానపల్లె మండలంలో అత్యంత శుభాకాంక్షలతో మరియు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లోని ఈద్గాలు మరియు మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించి, రంజాన్ నెల రోజుల ఉపవాస దీక్షలను ముగించుకున్నారు. పండుగ రోజు, ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' అన్న శుభాకాంక్షలు పలికారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనుల ద్వారా వేడుకలు సక్రమంగా జరిగేందుకు సహకరించారు. ఈ వేడుకల్లో మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, మత పెద్దలు అందరినీ ఒకటిగా కలసి ఉండాలని సందేశం ఇచ్చారు. అటు, రూరల్ సిఐ మంజునాథ్ రెడ్డి మరియు ఎస్సై కల్పన ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రజల శాంతి భద్రతా పట్ల చర్యలు తీసుకున్నారు

# రామకుప్పం మండలం దళితులకు ఇచ్చిన

# ఇల్లు స్థలాలను ఆక్రమిస్తున్న అగ్రకులస్తులు





**రామకుప్పం మార్చ్21 రిపబ్లిక్**

బహుజనసేన వ్యవస్థాపకులు శ్రీ చందు ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప సలహాలతో చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ సూచనల మేరకు కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో.... రామకుప్పం మండలం విజాలాపురం గ్రామంలో ఈరోజు అనగా 21/03/2026 రోజున బహుజనసేన కమిటీ నిర్వ హించడంతో 20 దళిత కుటుంబాలు బహుజనసేన సంస్థలో చేరడం జరిగింది... ముఖ్యంగా బహుజన సేన సంస్థలో పనిచేయడం ఉత్సాహంగా ఉందని ఆ గ్రామస్తులు తెలియజేశారు... ఈ కమిటీలో భాగంగా లినాగరాజు ముందుండి ముఖ్య పాత్ర పోషిస్తూ గ్రామస్తులందరినీ ఐక్యమత్యంతో బహుజనసేన కమిటీలోకి ఆహ్వానించారు.... నాగరాజు, రామచంద్ర, సోమశేఖర్, కె.వి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, గంగప్ప షణ్ముగం మురుగేష్ కేబీ నాగభూషణం శరత్ దేవరాజు వి సుబ్రహ్మణ్యం ఆనంద్ ఎం సుబ్రమణి మునిరత్నం తిమ్మరాయప్ప తిరుమలేష్ మిగతా తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపి అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని దళిత గిరిజనుల సమస్యలను ముందుండి నడిపిస్తామని చెప్పడం జరిగింది

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన చంద్రమోహన్ రెడ్డి



**హత్నూర:21 మార్చ్ 26( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారిని కలిసిన హత్నూర మండల సిరిపురం గ్రామ నాయకులు డైనమిక్ లీడర్ చంద్రమోహన్ రెడ్డి రఘునందన్ రావు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సిరిపుర గ్రామ అభివృద్ధికై మా విలేజ్లో ఒక బ్యాంకు మరియు సిసి రోడ్స్ మరియు డ్రైనేజీ పూర్తిగా కంప్లీట్ చేసేలాగా మీరు చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు గారికి చంద్రమోహన్ రెడ్డి విన్నవించారు తాను సానుకూలంగా స్పందించి రఘునందన్ రావు మాట్లాడుతూ ఓటమిలో గెలుపులో సహజం ఓడిన గెలిచిన జనాలలో ఉండడమే నిజమైన గెలుపు అని చంద్రమోహన్ రెడ్డిని అభినందించారు సిసి రోడ్డు మరియు డ్రైనేజీలు అలాగే ఎంపీ కోట కింద సిరిపురం గ్రామానికి డివైడర్ సాంక్షన్ ఐయేట్టుగా సీఎం గారితో మాట్లాడి త్వరలో చేయిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగ ప్రభు, మరియు రాములు యాదవ్, మరియు హత్నూర ఉపసర్పంచ్,పూల శంకర్,మరియు తదితరులు పాల్గొన్నారు సిరిపురం గ్రామాన్ని అభివృద్ధికి నిధులు అడగడం చాలా సంతోషమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మరియు చంద్రమోహన్ రెడ్డి గారిని అభినందించారు.

# హనుమంతరాయ చౌదరి మరణం బాధాకరం

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 21,కళ్యాణదుర్గం**

టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మరణం చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీలో పెద్దాయనగా పిలుచుకునే ఆయనతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉండేదని పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతరం ఉన్నం మరణవార్త తెలుసుకుని ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్దాయన స్వగ్రామం కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లికి చేరుకున్న ఆమె భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దాయన మృతితో మీరే కాకుండా మేము కూడా ఒక పెద్ద దిక్కును కోల్పోయినట్టు ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. గతంలో పరిటాల రవితో అత్యంత సన్నిహితంగా ఉండే నేతల్లో హనుమంతరాయ చౌదరి కూడా ఒకరన్నారు. పరిటాల రవి మరణం తర్వాత రాజకీయాల్లోకి వచ్చాక హనుమంతరాయచౌదరి ఒక తండ్రిలా



ఎంతో ప్రోత్సహించారన్నారు. కష్టకాలంలో నాకు తోడున్న నాయకుల్లో ఆయన కూడా ఒకరన్నారు. అలాంటి వ్యక్తి మరణం పార్టీకే కాకుండా తమ కుటుంబానికి కూడా తీరని లోటని ఎమ్మెల్యే సునీత కన్నీటి పర్యంతమయ్యారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పెనుగొండ మంత్రి సవితమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, అనంతపురం వైసిపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు,మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైయస్సార్ సీపీ నాయకులు తదితరులు ఉన్నం పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీలో ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సౌర,పవన శక్తితో విద్యుత్ విప్లవం

### హరిత శక్తి హబ్‌గా ఉరవకొండరాయదుర్గం ప్రాంతాలు

**రిపబ్లిక్ ప్రతినిధి, మార్చి 21అనంతపురం**
అనంతపురం జిల్లాలో ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాలు భవిష్యత్తులో హరిత శక్తి కేంద్రాలుగా రూపుదిద్దుకునే అవకాశాలు మిన్నగా కనిపిస్తున్నాయి. సౌర విద్యుత్, పవన విద్యుత్ ఉత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉండటంతో ఈ ప్రాంతాలను పునరుత్పత్తి శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఎత్తైన భూభాగాలు, గాలి ప్రవాహం ఎక్కువగా ఉండటం వంటి సహజ పరిస్థితులు ఈ ప్రాంతాలకు ప్రత్యేకంగా అనుకూలంగా ఉన్నాయి.

**విద్యుత్ ఉత్పత్తి గ్రామీణ అభివృద్ధికి దోహదం**

ఉరవకొండ ప్రాంతం రవాణా పరంగా కూడా కీలక కేంద్రంగా ఉంది. ఇక్కడి నుంచి బళ్ళారి, అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, కణేకల్లు, రాయదుర్గం వంటి ప్రాంతాలకు సులభంగా రాకపోకలు సాగుతున్నాయి. ఈ సౌకర్యాలు ఉండటం వల్ల పారిశ్రామిక, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఈ ప్రాంతం అనువైన కేంద్రంగా మారుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను స్థానికంగానే తీర్చేందుకు ప్రభుత్వం సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. గ్రామాల్లో సౌర వీధి దీపాలు, సౌర పంపుసెట్లు, ఇళ్లపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దీంతో విద్యుత్



ఉత్పత్తి, వినియోగం రెండూ స్థానికంగా పెరగడంతో పాటు గ్రామీణ అభివృద్ధికి దోహదం అవుతోంది.
రాష్ట్రంలో పునరుత్పత్తి శక్తి ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా గాలి వేగం ఎక్కువగా ఉండే ఎత్తైన ప్రాంతాల్లో పవన టర్బైన్ల ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

**ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లో సోలార్ పార్కులు**

ఉరవకొండ రాయదుర్గం మధ్య ఉన్న కొండ ప్రాంతాలు పవన విద్యుత్ ప్రాజెక్టులకు అనుకూలంగా గుర్తించబడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఈ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు అమలులోకి వస్తే గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రోడ్ల అభివృద్ధి, నీటి పంపిణీ వ్యవస్థలు, వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉంది. అదనంగా ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కూడా పెరగనున్నాయి. భవిష్యత్తులో ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయం సౌర శక్తి ఉత్పత్తి కేంద్రంగా మారాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ప్రోత్సహిస్తోంది. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లో సోలార్ పార్కులు, పవన టర్బైన్లు, గ్రిడ్ కనెక్టివిటీ, సబ్ స్టేషన్ల ఏర్పాట్లు జరిగితే ఈ ప్రాంతాలు రాష్ట్రంలోని ప్రధాన హరిత శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంతమేర సౌర , పవన విద్యుత్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరిన్ని పారిశ్రామిక సంస్థలు ఇటువైపుగా అడుగులు వేస్తుండడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది.

# బైండోవర్ బేఖాతరు

### మళ్లీ గ్యాంబ్లింగ్‌కు పాల్పడిన వైనం

### చివరికి జైలుపాలైన రుస్తుం

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 21, తాడిపత్రి**
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో గ్యాంబ్లింగ్ కేసులతో పలుమార్లు పోలీసులకు చిక్కిన ఓ వ్యక్తి చివరకు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి జైలు పాలయ్యాడు. పోరాటకాలనీకి చెందిన సోమశేఖర్ రెడ్డి అలియాస్ రుస్తుం మళ్లీ పాత పంథాలోనే గ్యాంబ్లింగ్ కార్యకలాపాలకు పాల్పడడంతో పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, శింగనమల, పుట్లూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సోమశేఖర్ రెడ్డి గ్యాంబ్లింగ్ కేసుల్లో సుమారు పదిసార్లు అరెస్టయ్యాడు. పదేపదే నేరాలకు పాల్పడుతుండటంతో అతనిపై పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేసి, ఇకపై గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నిబంధనలు విధించారు.అయితే




బైండోవర్ నిబంధనలను లెక్కచేయకుండా సోమశేఖర్ రెడ్డి మళ్లీ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ పోలీసులకు చిక్కాడు. దీంతో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని తాడిపత్రి మండల మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన మండల మేజిస్ట్రేట్ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నందుకు తీవ్రంగా పరిగణించి, ఏప్రిల్ 20 వరకు రిమాండ్ విధించారు. అనంతరం మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు సోమశేఖర్ రెడ్డి అలియాస్ రుస్తుం ను తాడిపత్రి సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి రూరల్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, గ్యాంబ్లింగ్ వంటి అక్రమాలకు పదే పదే పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# ఈద్గా మైదానంలో ఐక్యత సందేశం



### ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ -ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఎంపీ అంబికా



**రిపబ్లిక్ (ఆధ్యాత్మికం), మార్చి 21, అనంతపురం**
అల్లాహ్ దయతో ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా ఉండాలని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ సందర్భంగా అశోక్ నగర్ లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**రూ.6090 కోట్ల ముస్లిం మైనార్టీలకు కేటాయింపు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. ముస్లిం, మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న రూ.90 కోట్ల రూపాయల మేర ఇమామ్, మౌజన్లకు వేతనాలను చెల్లించాలన్నారు. ఇప్పుడు తాజాగా మరో రూ.45 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. మసీదుల్లో మౌళిక వసతులు కూడా కల్పించినట్లు తెలిపారు. ముస్లింల పక్షపాతిగా మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. అమరావతితో పాటు కడపలో కూడా హజ్ హౌస్ ల నిర్మాణాలను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. దుల్హన్ పథకాన్ని హజ్ యాత్రకు ఆర్థిక సాయం వంటి వాటితో పాటు బడ్జెట్లో రూ.6090 కోట్ల రూపాయలు ముస్లిం మైనార్టీలకు కేటాయించారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా చదివించే విధంగా రూ. 15వేలు ఆర్థిక సాయం చేస్తున్నారని.. ఈ పథకం వల్ల ముస్లిం మైనార్టీ కుటుంబాల్లో అందరు పిల్లలు చదువుకుంటున్నారన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

**మసీద్ లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటూ.. త్యాగాన్ని పంచుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. అందరూ బాగుండాలని వేలాది ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మతసామరస్యాన్ని చాటే విధంగా అనంతపురం నగరంలో రంజాన్ పండుగ జరిగిందన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. రూ.6వేల కోట్లకు పైగా బడ్జెట్లో కేటాయించిందన్నారు. ఇక్కడ అనంతపురంలో కూడా జామియా మసీద్ లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీ తెలిపారు.




# కర్నూలులో రహదారి ప్రమాదాల నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి

### ప్రతి శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

### డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 21)**
జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణే ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపట్టాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.





ప్రత్యేకంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బైక్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ప్రజలకు తెలియజేశారు.
రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్గాలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

- సుంకేసుల రఫీ.





**ఓబులవారిపల్లి మార్చి 21 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం చెన్నారాజుపాడు ఈద్గా మైదానంలో రంజాన్ మాసమును పురస్కరించుకుని ముస్లిం మైనారిటీ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ఈ ప్రార్థనలలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సుంకేసుల రఫీ ముఖ్యఅతిథిగా పాల్గొని మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఆయన ఈద్గా ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ రంజాన్ మాసమున కఠిన నియమ నిబంధనలతో ఉపవాస దీక్షలు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుకును నిర్వహించుకుంటున్నారని ఈ సందర్భంగా మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటూ మీరందరూ అల్లా దయవల్ల సుఖశాంతులతో అష్టైశ్వర్యములతో పిల్లాపాపలతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను అన్నారు,అనంతరం ముస్లిం మైనారిటీ సోదరులు అందరూ ఒకరినొకరు ఆలింగనము చేసుకొని ఒకరికి ఇంకొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ముస్లిం మైనార్టీ సోదరులు కనివిని ఎరుగని రీతిలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లిం, మైనార్టీలు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి మస్జీదులలోను విద్యుత్ కాంతులతో మస్జీదులను అలంకరించి వేకువ జామునుండియే ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు ఖురాన్ పఠనం చదివి వినిపించారు. ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అన్ని మస్జీదుల ముత్తవల్లీలు ముస్లిం, మైనార్టీ సోదరులు మమేకమై ఆనాటి నుంచి ఈనాటి వరకు వస్తున్న ఆనవాయితీని నేటికీ కొనసాగిస్తూ రైల్వే కోడూరు ముక్కు వారి పల్లి చిన్నవరంపాడు చెన్నరాజుపాడు వై కోట ఓబులవారిపల్లి నూకనపల్లి పుల్లంపేట పెనగలూరు చిట్వేలి ఈద్గా వద్ద అందరూ ప్రత్యేక



ప్రార్థనలు నిర్వహించి గురువుల ఆశీస్సులు తీసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని వివరించారు. రంజాన్ పండుగ మన సమాజంలో సామరస్యం, కరుణ స్ఫూర్తిని పెంపొందించి, అన్ని రంగాలలోనూ విజయం దిశగా అడుగులు వేయాలని మత గురువులు ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసిందని జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమని అల్లా దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రతి రంగంలోనూ రాణించి లాభసాటిగా నడిపేలా అల్లాను ప్రార్థన చేసుకుందామని మత గురువులు హిత బోధ చేశారు. సర్వమత ఐకమత్యానికి, ప్రపంచశాంతికి ఈ పండుగను ప్రతీకగా మన ఖురాన్ లో రాసుందని కావున ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని మత గురువులు హిత బోధ చేశారు. రంజాన్ పవిత్రమైన నెలగా, త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువల ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమాజంలో శాంతి, ఐక్యతను చాటాలని మత గురువులు పిలుపునిచ్చారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలే మార్గదర్శనం

### రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 21)**
రంజాన్ పండుగను పురస్కరించుకుని కర్నూలు బస్టాండ్ సమీపంలోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే క్రమశిక్షణ, సోదరభావం, పేదలకు సహాయం వంటి మంచి అలవాట్లను ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త బోధనలే మన జీవన విధానానికి మార్గదర్శకమని తెలిపారు.అంతేకాక ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యో పాపం దేవుడా..!

### దేశ రక్షణ కోసం పహారా కాస్తున్న ఓ జవాన్ కు చెందిన ఆరు ఎకరాల మామిడి తోట అగ్గి కి ఆహుతి..

**ఏపీ బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -**
స్థానిక నియోజకవర్గ పరిధిలోని బంగారుపాళ్యం మండల కేంద్రమైన బోడుబండ్ల గ్రామ సమీపంలో సుమారు ఆరు ఎకరాలు మామిడి తోటను గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి కి ఆహుతి చేశారు. ఈ తోట దేశ రక్షణ కోసం పంజాబ్ సరిహద్దులో పహారా కాస్తున్న బిఎస్ఎఫ్ జవాన్ సుబ్రహ్మణ్యం యాదవ్ కు సంబంధించిందిగా నిర్ధారించారు. ఆయన కుమారుడు దిలీప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తమకు సంబంధించిన
మామిడి తోపును శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారని బంగారుపాళ్యం మండల కేంద్రంలోని బోడబండ్ల రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 262 నందు ఆరు ఎకరాలు మామిడి తోట ఉండగా, గత 2025వ సంవత్సరంలో ఆరు ఎకరాలకు గాను 25 టన్నుల మామిడి పంట



వచ్చిందని ఈ 2026వ సంవత్సరంలో మరింతగా పంట దిగుబడి వస్తుందని ఆశపడ్డామని కానీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మాపై కక్షిగట్టి చేతికొచ్చిన మామిడిపంటను కాలి బూడిద చేసారని మా నాన్న దేశ సరిహద్దులో జవాన్ గా పనిచేస్తున్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్న జవాన్ కు చెందిన పంటను నాశనం చేయడం ఏంటని ఆయన కుమారుడు మండి పడ్డాడు. ఎంతటి కాని వారైనా ఇలాంటి పనిచేయడం తగదని, మామిడి పంట రావడానికి అహర్నిశలు కష్టపడి పొలానికి నీళ్లు పెట్టి పంట వస్తుందని ఆశపడ్డ జవాన్ కుటుంబం కు ఆఖరికి నిరాశ మిగిలింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని శనివారం పత్రిక ముఖంగా జవాన్ సుబ్రహ్మణ్యం యాదవ్ కుమారుడు దిలీప్ యాదవ్ కోరారు. తమ పంటను పరిశీలించి తమకు నష్ట పరిహారాన్ని అంచనా వేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని ఉన్నతాధికారులను కోరుతూ ఆర్మీ జవాన్ కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ కొచ్చిన కష్టం మరొకరికి రాకూడదని వేడుకున్నారు. చేతికొచ్చిన మామిడి పంటను కాల్చడానికి చేతులెలా వచ్చాయో. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పిస్తూ పహారా కాస్తున్న జవాన్ గాథ పలువురిని కలిచి వేసింది..

# కనివిని ఎరుగని రీతిలో రంజాన్ వేడుకలు..

- భక్తి శ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం, మైనార్టీ సోదరులు..
- ఒకరినొకరు అలింగణం చేసుకొని శుభాకాంక్షలు..
- నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో రోజాల తో సమాప్తమైన ఈద్..
- జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం మన ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపం..







**అన్నమయ్య జిల్లా బ్యూరో, మార్చి 21 - (రిపబ్లిక్ న్యూస్) -**
స్థానిక నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ముస్లిం మైనార్టీ సోదరులు కనివిని ఎరుగని రీతిలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లిం, మైనార్టీలు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి మస్జీదులలోను విద్యుత్ కాంతులతో మస్జీదులను అలంకరించి వేకువ జామున నుండినే ప్రార్థనలు నిర్వహించారు. మత గురువుల ప్రవక్తలతో ఖురాన్ పఠనం చదివి వినిపించారు. ములకలచెరువు మండల కేంద్రంలోని అన్ని మస్జీదులలో మరియు స్థానిక మస్జీద్ లలో ముస్లిం, మైనార్టీ సోదరులు రంజాన్ మాసం ప్రారంభం నుండి నెలరోజుల నియమ నిష్టలతో కఠిన ఉపవాసం లతో ప్రారంభమైన రోజాలు శుక్రవారం నెలవంక దర్శనంతో శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ములకలచెరువు మండలంలోని పెద్దపాళ్యం, కదిరినాధునికోట, బురకాయలకోట, సోంపల్లి, చౌడ సముద్రం, కాలువపల్లి, దేవుల చెరువు తదితర గ్రామాల్లో శనివారం ఉదయం ఈద్గా వద్ద మత గురువుల బోధనలతో ఈద్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ములకలచెరువు లోని జామియా మసీదు (పెద్ద మస్జీద్) ముత్తవల్లీ ఫకీర్ మతిన్ భాష, ఆక్సా మసీదు ముత్తవల్లీ అగ్రహారం సయ్యద్ భాష, మదీనా మస్జిద్ ముత్తవల్లీ షేక్ ఇస్మాయిల్, మక్కా మస్జీద్ ముత్తవల్లీ సులేమాన్, ఉస్మాన్ ఘనీ ఎమ్ ఎస్ సలీం భాష ముత్తవల్లీ లు ఆయా మస్జీదులలో ప్రార్థనలు చేశారు. అనంతరం అన్ని మస్జీదుల ముత్తవల్లీలు ముస్లిం, మైనార్టీ సోదరులు మమేకమై ఆనాటి నుంచి ఈనాటి వరకు వస్తున్న ఆనవాయితీని నేటికీ కొనసాగిస్తూ కదిరి రోడ్డు లోని ఈద్గా వద్దకు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం మత పెద్దలు మౌలానా పటాన్ ఇలియాస్ ఖాన్, అతావుల్లా రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని వివరించారు. రంజాన్ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, కరుణ స్ఫూర్తిని పెంపొందించి, అన్ని రంగాలలోనూ విజయం దిశగా అడుగులు వేయాలని మత గురువులు ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసిందని జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం మన ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమని అల్లా దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రతి రంగంలోనూ రాణించి లాభసాటిగా నడిపేలా అల్లాను ప్రార్థన చేసుకుందామని మత గురువులు హిత బోధ చేశారు. సర్వమత ఐకమత్యానికి, ప్రపంచశాంతికి ఈ పండుగను ప్రతీకగా మన ఖురాన్ లో రాసుందని కావున ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని మత గురువులు హిత బోధ చేశారు. రంజాన్ పవిత్రమైన నెలగా, త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువల ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమాజంలో శాంతి, ఐక్యతను చాటాలని మత గురువులు పిలుపునిచ్చారు. మైనారిటీ సోదరులందరికీ పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాసంలతో చేసే ప్రార్థనలు ఫలించాలని, అల్లా దయతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నామని రంజాన్ మాసం అనేది శాంతి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం ప్రేరేపించే కాలం అని మత గురువులు హితబోధ చేశారు. మతసామరస్యం, ప్రేమ, పరస్పర సహకారం వంటి విలువలను ఈ మాసం గుర్తు చేస్తుందని మస్జీదుల ముత్తవల్లీలు సందేశమిచ్చారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానాలు, మతపరమైన ఆచారాలు నిర్వహిస్తూ ఈ పవిత్ర మాసాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నామని ప్రతి ముస్లిం సోదరులకు శాంతి, ఐక్యత, ఆరోగ్యం, ధనం తో పాటు మంచి లక్షణాలు ప్రసాదించాలని కోరుకున్నారు. దివ్య ఖురాన్ లోని సూక్తులను మస్జీదుల ముత్తవల్లీలు పటిస్తూ ప్రార్థనలు చేసి దువా చేశారు. అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు. హిందూ, ముస్లిం పండుగల ప్రతీకగా ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..





# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

**మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం



Image credit: twitter.com/Bhatti_Mallu

లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్దాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్ -హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం**

**టెహ్రాన్,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న



ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు.
డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# యుఎన్ఐ ఆఫీసు స్వాధీనం

**జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు**

**హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం**

**న్యూఢిల్లీ,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. 1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.




# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

**అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు**

**రంగారెడ్డి,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ÷ాజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లిస్తున్నారు సిట్ అధికారులు.

# పేద ముస్లిం కుటుంబానికి లోకేశ్ హామీ



**గుంటూరు,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)** గతేడాది పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ముస్లీం మైనార్టీ సోదరుడికి ఇచ్చిన హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలో ఉండే షేక్ షహెన్షా ఇంటిని మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేశ్ ఇఫ్తార్ విందు స్వీకరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్షా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మంత్రి లోకేశ్‌ను కోరారు. షహెన్షా కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన గృహం నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఏడాది తిరగకముందే నూతన ఇంటిని నిర్మించి షేక్ షహెన్షా కుటుంబసభ్యులకు అప్పగించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

**డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు క్షేమం**

**విజయనగరం,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం.కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.



# మొన్న భార్య ...నేడు భర్త ఆత్మహత్య

**కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ బలవన్మరణం**

**కరీంనగర్,మార్చి 21 (రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్.. ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్‌తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు.చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం. ఈ క్రమంలో భార్య మృతిని తట్టుకోలేని చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# నా ఆస్కార్ కల.. త్రివిక్రమ్‌తోనే సాధ్యం: థమన్

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భవిష్యత్తులో తాను కచ్చితంగా ఆస్కార్ అవార్డు సాధిస్తానని, అది కూడా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన థమన్... ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో ఆస్కార్ గెలిచి దారి చూపారని, ఆ తర్వాత రాజమౌళి, కీరవాణి 'ఆర్ఆర్ఆర్'తో దాన్ని మన ముందుకు తీసుకొచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తాను కూడా ఆస్కార్ వేదికపై నిలబడాలని కల కంటున్నట్లు తెలిపారు. త్రివిక్రమ్ ఆలోచనా విధానానికి, ఆయన కథలకు ఆస్కార్ స్థాయి ఉందని ప్రశంసించారు.ముఖ్యంగా త్రివిక్రమ్ వద్ద వందేళ్లపాటు గుర్తుండిపోయేలా ఓ అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని, ఆ సినిమాతో తమ ఆస్కార్ కల నెరవేరుతుందనే నమ్మకాన్ని థమన్ వ్యక్తం చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొందరు మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం అతిశయోక్తి అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్‌ను తన గురువుగా భావించే థమన్, ఆయనతో కలిసి తన కలను నిజం చేసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.





# మళ్లీ మేకప్ వేసుకోవడానికి రెడీ

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిహారిక కొణిదెల ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్ళు' భారీ విజయం సాధించడంతో, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'రాకాస'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు.సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఈ చిత్రంపై నిహారిక ధీమాగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఇది ఒక 'హర్రర్ కామెడీ ప్లస్ ఫాంటసీ' జానర్‌లో తెరకెక్కిన సినిమా. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసేలా క్లీన్ ఎంటర్‌టైనర్‌గా దీనిని రూపొందించామని నిహారిక తెలిపారు. ఇప్పటికే సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వంటి హిట్ వెబ్ సిరీస్ నిహారిక నిర్మించారు. ఇప్పుడు అదే కాంబోలో సినిమాతో వస్తుండటం విశేషం.ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న నిహారిక, మళ్ళీ మేకప్ వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ప్రమోషన్లలో ఆమె మాట్లాడుతూ తన సెకండ్ ఇన్నింగ్స్ గురించి క్లారిటీ ఇచ్చారు. గత కొంతకాలంగా అనేక కథలు వింటున్నానని, అందులో కొన్ని స్క్రిప్ట్లు తనకు బాగా నచ్చాయని చెప్పారు. అన్నీ కుదిరితే 2027లో మళ్ళీ హీరోయిన్‌గా వెండితెరపై కనిపించే అవకాశం ఉందని ఈ మెగా ముద్దుగుమ్మ వెల్లడించారు.

# 'శంబాల' టీమ్‌తో సందీప్ కిషన్ కొత్త చిత్రం...

## పాన్ ఇండియా స్థాయిలో మూవీ

యంగ్ హీరో సందీప్ కిషన్ తన తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. తన కెరీర్‌లో 33వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు (చూఖ33) 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహించనున్నారు. సూపర్‌హిట్ చిత్రం 'శంబాల'ను నిర్మించిన షైనింగ్ పిక్చర్స్ సంస్థ ఈ మైథలాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ విషయాన్ని సందీప్ కిషన్ శనివారం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు."సింహాలు, తోడేళ్లు, రాజులు, కత్తులతో మన పురాణాల్లోకి ఒక సాహసోపేత ప్రయాణం" అంటూ సందీప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రేపుతోంది. ఒకవైపు గర్జిస్తున్న సింహం, మరోవైపు తోడేలు, వాటి మధ్యలో నేలపై పాతిన కత్తితో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. "కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొందరు రాజులు ఎప్పటికీ చనిపోరు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నారు.ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో 'సిగ్మా' ఒకటి. ప్రముఖ తమిళ నటుడు విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సందీప్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నిధి వేట నేపథ్యంలో సాగే ఈ కథలో కేథరిన్ ట్రెసా ఓ ప్రత్యేక గీతంలో కనిపించనుంది.








కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న తాజా చిత్రం 'వంద దేవుళ్లు'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు మంచు విష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ ఫస్ట్ లుక్‌ను పంచుకుంటూ మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన భావోద్వేగాలు, కుటుంబం చుట్టూ సాగే ప్రయాణం ఇది. వారు జీవించిన జీవితమే ఈ కథ. 'వంద దేవుళ్లు' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ లుక్ చాలా ఇంటెన్స్‌గా, హృద్యంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 'ఫ్యామిలీ బయోపిక్' అని అభివర్ణించారు.
ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోని, దర్శకుడు శశి, నటి శ్వాసికతో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. విభిన్నమైన కథాంశాలతో అలరించే విజయ్ ఆంటోని, ఈసారి కూడా ఒక ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారని ఈ లుక్ స్పష్టం చేస్తోంది.

# 'వంద దేవుళ్లు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేసిన మంచు విష్ణు

# గ్లామర్‌కు న్యూ డెఫినిషన్ ఇచ్చిన కాజల్

భారతీయ సినీ రంగంలో తన అందం, అభినయం, స్థిరమైన కెరీర్‌తో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి కాజల్ అగర్వాల్. పెళ్లి, మాతృత్వం తర్వాత కూడా తన ఫిట్‌నెస్ మరియు గ్లామర్‌ను నిలబెట్టుకుంటూ కాజల్ తన అందం పరంగా చూపిస్తున్న మార్పు అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఆల్రెడీ 40ల్లోకి అడుగుపెట్టిన కాజల్, నాలుగేళ్ల కుమారుడికి తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా తన ఆరోగ్యంపై క్రమశిక్షణతో శ్రద్ధ పెట్టారు. ఫిట్‌నెస్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి బరువు తగ్గి మరింత స్లిమ్‌గా, కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. ఆమె ప్రతి కొత్త పబ్లిక్ అపియరెన్స్ ఈ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన అప్డేట్స్ ను ఎప్పటికప్పుడు ఫాలోవర్లతో పంచుకునే కాజల్ అగర్వాల్ తాజాగా కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటోల్లో కాజల్ సాఫ్ట్ న్యూడ్ టోన్ డ్రెస్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపించారు. ఆమె లుక్ కు తాను ధరించిన స్లీవ్‌లెస్, హై-నెక్ డిజైన్ మరింత క్లాసీ టచ్ ను ఇచ్చింది. మినిమల్ మేకప్, నీట్ హెయిర్ స్టైల్, సబ్టిల్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింపుల్‌గా కనిపించినప్పటికీ, ఆమె లుక్ మాత్రం చాలా స్టైలిష్‌గా నిలిచింది. ఆమె టోన్డ్ ఫిజిక్ ఈ అవుట్‌ఫిట్‌లో మరింత హైలైట్ అయింది. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే, లక్ష్మీ కళ్యాణం ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన కాజల్, చందమామ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోని అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. కొన్నేళ్ల పాటు ఇండస్ట్రీలో అగ్రస్థానంలో కొనసాగిన ఆమె, పెళ్లి మరియు ప్రెగ్నెన్సీ కారణంగా కొంతకాలం కెరీర్ బ్రేక్ తీసుకున్నారు. తరువాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, పాత్రల ఎంపికలో కొత్తదనాన్ని చూపిస్తున్నారు.







# ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు తేజ సజ్జా హోస్ట్

యంగ్ హీరో తేజ సజ్జా ఇప్పుడు తన కెరీర్‌లో కొత్త దిశగా అడుగు వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన రియాలిటీ ఫార్మాట్ 'ది ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు ఆయన హోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో ఇండియా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించింది. ఇటీవల వరుస సినిమాలతో సక్సెస్ సాధిస్తూ ప్రేక్షకుల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న తేజ సజ్జ, ఇప్పుడు సినిమాలతో పాటు కొత్త ఫార్మాట్స్ వైపు కూడా దృష్టి పెడుతున్నారు. ది ట్రైటర్స్ తెలుగు ద్వారా ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వబోతున్నారు. ఈ రియాలిటీ షో ప్రపంచవ్యాప్తంగా తన ప్రత్యేక కాన్సెప్ట్‌తో పెద్ద హిట్ అయ్యింది. అదే థ్రిల్, టెన్షన్ తెలుగు వర్షన్‌లో కూడా ఉండబోతోంది. ఈ షోలో తేజ సజ్జ ఒక కొత్త అవతార్ లో కనిపించబోతున్నారు. హోస్ట్‌గా ఆయన స్టైల్, ఎనర్జీ ఈ షోకు మరింత ప్రత్యేకత తీసుకురానుంది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com